క్లుప్తంగా

రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయండి

ఇచ్చోడ: ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు గద్దిపాటి విజయరాజు ఆధ్వర్యంలో నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆదిలాబాద్ పార్లమెంట్ అబ్జర్వర్ సదానందం కోరారు. ఆదివారం ఇచ్చోడలో విలేకరులతో మాట్లాడారు. బోథ్ నియోజకవర్గానికి చెందిన క్రిస్టియన్ ఫెడరేషన్ రౌండ్ టేబుల్ సమావేశాన్ని సోమవారం ఉదయం 11.30 గంటలకు షార్ప్ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి



సమావేశమైన గ్రామపటేళ్లు, పెద్దలు

ఇంద్రవెల్లి: మండలంలోని గోండ్‌గూడ, ప్రధాన్‌గూడ, కొబ్బయ్‌గూడ, బొడ్డిగూడ, లింగూడ ఆదివాసీ గ్రామాలను కలిపి గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామపటేళ్లు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేశారు. కార్యక్రమంలో గ్రామ పటేళ్లు మడావి ఇంద్రు, గేడం జ్ఞానేశ్వర్, సకారామ్, కుంర లచ్చు, గ్రామ పెద్దలు చహకటి నాగోరావ్, మడావి విశ్వనాథ్, కుంర జైవంత్‌రావ్, సోయం రాందాస్, గేడం భారత్, కనక రాజు పాల్గొన్నారు.

జవాన్లకు ఘన స్వాగతం



స్వాగతం పలుకుతున్న ప్రజలు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని సాయినగర్‌కు చెందిన మడావి రాజు, అంజీ గ్రామానికి చెందిన డాకురే శత్రుఘున్‌లు 17 ఏళ్ల ఆర్మీలో విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ పొంది సొంత ఊరికి వచ్చిన జవాన్లకు ఆదివారం ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఆర్మీలో విధులు నిర్వర్తిస్తూ.. వీరమరణం పొందిన రంగరావ్, గోతి ప్రకాష్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి మండల కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ ఆర్మీ జవాన్లు పడ్ క్రిష్ణ, బద్దుసింగ్, షేర్ సింగ్, గన్‌శ్యామ్, మసుత్, కోవ రాజేశ్వర్, అనిల్ రాథోడ్, డాకురే రాందాస్, మారుతి కరడే, ముఖడే ఉత్తం పాల్గొన్నారు.

జైనథ్: జైనథ్ మండలం బెల్లూరి గ్రామానికి చెందిన మార్శెట్టి రాజు జవానుకు గ్రామస్తులు, నాయకులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. 17 ఏళ్ల ఆర్మీలో విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసి గ్రామానికి రావడంతో అతని సోదరుడు మార్శెట్టి దత్తు, ఫ్రీడం యువజన సంఘం సభ్యులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎంపీపీ మార్శెట్టి గోవర్దన్, సీఐ కోల నరేశ్, ఎస్సై పురుషోత్తం, నాయకులు జవాన్ మార్శెట్టి రాజు అతడిని ఘనంగా సన్మానించారు.

అలరించిన ఫ్రెషర్స్ డే



నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని విద్యార్థి డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఫ్రెషర్స్‌డేలో విద్యార్థులు అలరించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస స్వామి, వైస్ ప్రిన్సిపాల్ ప్రేమేందర్ రెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తుత్తి శ్రమదానం



ఫొటోలకు ఫోజులిస్తున్న అధికారులు

జైనథ్: మండలంలోని పూసాయి గ్రామంలో అధికారులు, నాయకులు ఉత్తుత్తి శ్రమదానం చేశారు. ఆదివారం సవారీ బంగ్లా వద్ద చీపుర్లు పట్టుకొని ఫొటోలకు ఫోజులిచ్చారు. చీపుర్లతో రోడ్డు ఊడ్చినట్లు నటించారు. మహిళలను పిలిచి ఫ్లెక్సీలు ప్రదర్శించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గణపతి, ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, నాయకులు తుమ్మల వెంకట్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పోతరెడ్డి, ఎంపీడీవో గజానన్ రావ్, తహసీల్దార్ శ్యాంసుందర్, ఎంపీవో వెంకట్ రాజు పాల్గొన్నారు.

ఊరూరా 'స్వచ్ఛతహీ సేవా'

- చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగింపు
- పాల్గొన్న అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు



సిరికొండ: రిమ్మలో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు



తాంసి: రోడ్డును శుభ్రం చేస్తున్న డీపీవో శ్రీనివాస్

తాంసి: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం భీంపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఐకేపీ మహిళలు, యువకులతో కలిసి పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి సుశీల్ బడ్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో వినోద్, సర్పంచ్ లింబాజీ, ప్రసాద్, ఎస్సై లాల్‌సింగ్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తాంసిలో..
తాంసి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాంసి, వడ్డాడి, కప్పర్ల, పొన్నారి, సావర్గాం, గోట్కూరి, జామిడి గ్రామాల్లో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బోథ్: స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాల్లో ఆదివారం శ్రమదానం నిర్వహించారు. సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులతో కలిసి పిచ్చిమొక్కలు తొలగించారు. కనుగుట్ట గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గంగయ్య ఆధ్వర్యంలో రోడ్లను శుభ్రం చేశారు.

తలమడుగు: పరిసరాల పరిశుభ్రత పాటించాలని జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, ఎంపీడీవో రమాకాంత్ అన్నారు. ఆదివారం స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలో ఖోడద్‌లో రోడ్లను శుభ్రం చేయించారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్, పంచాయతీ సెక్రెటరీ ఉష, గ్రామస్తులు పాల్గొన్నారు

బేల: ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జన శిక్షణ సంస్థ జిల్లా డైరెక్టర్ శ్యామల సూచించారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించి, కళాశాల ప్రాంగణాన్ని మహిళలతో కలిసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి చెన్నాల రాజన్న, సంతోష్, రాజు, తానుబాయి, మహిళలు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రమదానం నిర్వహించారు. రిమ్మ గ్రామంలో ప్రజలు చెత్తాచెదారం, పిచ్చిమొక్కలు తొలగించి, ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పెందుర్ అనిల్, సిరికొండ మాజీ సర్పంచ్ ఓరగంటి పెంటన్న, పంచాయతీ కార్యదర్శి అరుణ్, వీవోలు, ఉపాధి సిబ్బంది, పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు పరిసారాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం పరిసరాలను శుభ్రం చేశారు. ఎంపీపీ జైవంత్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మండల వైద్యాధికారి రాహుల్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నర్సులు గంగామణి, సూపర్ వైజర్ శ్యామల, హెల్త్ అసిస్టెంట్ పవార్ ప్రేంసింగ్, నల్ల ఈశ్వర్ రెడ్డి, వేణుతాయి పాల్గొన్నారు.

నేరడిగొండ: పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని డీఆర్‌డీపీ కిషన్ అన్నారు. ఆదివారం కేజీబీవీలో నిర్వహించిన మన పరిశుభ్రత కోసం.. శ్రమదానం చేద్దాం అనే కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి పిచ్చిమొక్కలు తొలగించారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ పెంట వెంకట రమణ, ఎంపీడీవో అబ్దుల్ సమద్, ఎంపీవో శోభన, ఏపీవో వసంత్, ప్రిన్సిపాల్ రజిత, పంచాయతీ కార్యదర్శి రాఘవ పాల్గొన్నారు.



ఇంద్రవెల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న డీఆర్‌డీపీ కిషన్



బేల: కళాశాలలో శుభ్రం చేస్తున్న శ్యామల

ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలి
ఇంద్రవెల్లి: ప్రతిఒక్కరూ స్వచ్ఛత పాటించాలని స్వచ్ఛభారత్ జిల్లా కోఆర్డినేటర్ సందీప్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు తొలగించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కోరెంగా గాంధారి, తుంరం బాగుబాయి, ఎంపీవో సంతోష్, ఈవో సంజీవ్‌రావు, పంచాయతీ కార్యదర్శి విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్‌దిన్ ఏక్ తారీఖ్, ఏక్‌సాథ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రమదానం చేసిన అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతంరెడ్డి, సర్పంచ్ చౌహాన్ సునీత, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో రమేశ్, పంచాయతీ ఈవో సూర్యప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం..

గ్రామసభలు ఏర్పాటు చేయాలి
ఇచ్చోడ: గాంధీ జయంతి సందర్భంగా సోమవారం మండలంలోని ప్రతీ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభలు ఏర్పాటు చేయాలని ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పంచాయతీ కార్యాలయంలో సర్పంచులు అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు గ్రామ సభలను ఏర్పాటు చేసి పంచాయతీ నివేదికను గ్రామస్తులకు వివరించాలన్నారు.

78 రోజులకు డివిజన్ దీక్షలు
బోథ్: బోథ్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేయాలని చేస్తున్న దీక్షలు ఆదివారానికి 78వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992–93వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు కూర్చున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి
ఆదిలాబాద్‌టౌన్: ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా ఆదివారం రిమ్స్‌లో పలువురు రక్తదానం చేశారు. అన్ని దానాలకంటే రక్తదానం గొప్పదన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, బీఆర్‌ఎస్ నాయకులు సాజిదొద్దీన్ పాల్గొన్నారు.

అన్నదానం
కైలాస్‌నగర్: సంగెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన అన్నదాన కార్యక్రమం ఆదివారంతో 132వ వారానికి చేరుకుంది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ధర్మన్న, ట్రస్ట్ చైర్మన్ సంగెం సుధీర్ కుమార్ పేదలకు భోజనాన్ని వడ్డించారు. ట్రస్ట్ సభ్యులు సలీమ్, మహేందర్ రెడ్డి, శుభాష్, రాజయ్య, లఖన్ పాల్గొన్నారు.

నవీన్ మిట్టల్ జన్మదిన వేడుకలు
ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనర్ నవీన్ మిట్టల్ జన్మదిన వేడుకలను లెక్చరర్ల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలల మెరిట్ విద్యార్థుల కోచింగ్ సెంటర్‌లో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. గంగాధర్, రవికాంత్, అశోక్ రెడ్డి, మోసిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛత ఉద్యమంలో భాగస్వాములు కావాలి

ఆదిలాబాద్‌టౌన్: స్వచ్ఛత ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం రిమ్స్ ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి మెట్‌పెల్లివార్ శ్రీధర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాలలో.
ప్రభుత్వ డిగ్రీ సైన్స్ కళాశాల ఆవరణలో శ్రమదానం నిర్వహించారు. ప్రాంగణంతో పాటు కళాశాల బయట ఉన్న చెత్త, ప్లాస్టిక్ కవర్లను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దయాకర్, వలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఆధ్వర్యంలో..
స్వచ్ఛభారత్ ఉద్యమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చని ఎల్‌డీఎం ప్రసాద్ అన్నారు. ఆదివారం ఎస్‌బీఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్ పట్టణంలో శుభ్రత కార్యక్రమాలను చేపట్టడంతో పాటు అవగాహన ర్యాలీ నిర్వహించారు. బ్యాంక్ అధికారులు శ్రీనివాస్, రమణా రెడ్డి, రాహుల్, శ్రీధర్, ఇందల్, సిబ్బంది పాల్గొన్నారు.



పిచ్చిమొక్కలను తొలగించి చెత్తబుట్టలో వేస్తున్న డీఎంహెచ్‌వో, రిమ్స్ డైరెక్టర్

సఖీ ఆధ్వర్యంలో..
ఆదిలాబాద్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని సఖీ కేంద్రం ఇన్‌చార్జి సరస్వతి తెలిపారు. లావణ్య, నాగమణి, రమేశ్, అహ్మద్, పెంటాజీ, ప్రభాకర్, లింగన్న పాల్గొన్నారు.

విద్యార్థులు సత్తా చాటాలి

ఉట్నూర్‌రూరల్: ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులు సత్తా చాటాలని ఉట్నూర్ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్ అన్నారు. ఆదివారం ఉట్నూర్ ఆశ్రమ బాలికల పాఠశాలలో మైడ్రీమ్స్ కం ట్రూ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాపీ జిందగీ మోటివేషనల్ అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు సాయి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు మాణిక్‌రావు, లెక్చరర్ మాదాసు మధుకర్ పాల్గొన్నారు.

'హామీల అమలులో విఫలం'

జైనథ్: హామీల అమలు సీఎం కేసీఆర్ విఫమయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆరోపించారు. ఆదివారం మండలంలోని నిరాల గ్రామంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, బూత్ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. మరోసారి బూటకపు హామీలతో ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, భోయర్ విజయ్, లోక ప్రవీణ్‌రెడ్డి, గజానంద్, లోక కరుణాకర్ రెడ్డి ప్రవీణ్, రమేశ్, అస్తక్ సుభాష్, అశోక్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో 'ఆశ'ల నిరసన

కైలాస్‌నగర్: కనీస వేతనంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు వర్తింపజేయాలనే డిమాండ్‌తో ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మె ఏడో రోజుకు చేరింది. ఇందులో భాగంగా కలెక్టరేట్ ఎదుట గల సమ్మె శిబిరంలో ఆదివారం కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇందులో సంఘ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఆశవర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆశ వర్కర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో చేపట్టిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. ఆశవర్కర్లు వేతనాలు పెంచాలని, ఉద్యోగులను క్రమబద్ధీకరించాలన్నారు.

చెవిలో పూలతో 'మధ్యాహ్న' కార్మికులు..
తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన సమ్మె నాలుగో రోజుకు చేరింది. ఆదివారం చెవిలో పూలతో ప్రభుత్వ తీరుపై తమ నిరసన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రతిపక్షాలను ప్రజలు నమ్మరు

- ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: అమలుకాని హామీలతో ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను ప్రజలు నమ్మరని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భుక్తాపూర్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మనోహర్, మున్సిపల్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు బండారి సతీష్, బీఆర్‌ఎస్ నాయకులు సాజిదొద్దీన్, అష్రఫ్, నయీమ్, మహేందర్, రాజు పాల్గొన్నారు.

అన్నివర్గాల అభ్యున్నతికి కృషి
ఆదిలాబాద్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని న్యూ హౌజింగ్ బోర్డ్ కాలనీలో నిర్మించిన మాల సంక్షేమ సంఘం భవనాన్ని ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దళితబంధు విషయంలో జనాభా ప్రాతిపదికన లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులకు కేటాయిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మావల జెడ్పీటీసీ నల్ల వనిత రాజేశ్వర్, అనిల్ జాదవ్, రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ప్రతిపక్షాలను నమ్మి మోసపోవద్దు
జైనథ్: కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం మండలంలోని గిమ్మ గ్రామంలో పలువురు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు కానీ అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడం జరిగిందన్నారు. రానున్న కార్యక్రమంలో ఎంపీపీ మార్శెట్టి గోవర్ధన్, తుమ్మల వెంకట్ రెడ్డి, ప్రహ్లాద్, కోల భోజన్న, కోల పరమేశ్వర్, అమ్ముల రమేశ్, అయిండ్ల భగవాన్ దాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె



సిరికొండ: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



తాంసి: రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు

కైలాస్‌నగర్: కనీస వేతనం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రతను కల్పించాలనే డిమాండ్లతో అంగన్‌వాడీలు కలెక్టర్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మె 21వ రోజుకు చేరింది. ఆదివారం ఒంటి కాలిపై నిలబడి సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్‌వాడీలు పార్వతి, మధునిక, కవిత, సునీత పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం కొనసాగింది. న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. గత కొన్ని రోజుల నుంచి సమ్మె చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.

రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలు
తాంసి: సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు గత కొద్ది రోజుల నుంచి ఆందోళన చేస్తున్నారు. ఆదివారం తాంసి, భీంపూర్ మండల కేంద్రాల్లో రాస్తారోకో నిర్వహించారు. ఇప్పటికైనా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉద్యోగులు వెంకటమ్మ, సరితా, దేవత, భాగీర్థ, విఠబాయి, రూప పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: డిమాండ్లు నెరవేర్చకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఐటీయూ అంగన్‌వాడీ యూనియన్ మండల అధ్యక్షురాలు సుభద్ర అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. నెలకు రూ. 26 వేల వేతనం, హెల్త్ కార్డులు, ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మెస్రం సుభద్ర, పెంటుబాయి, నాగుబాయి, కమలబాయి, సులోచన, అనిత, కుశవర్త, దేవుబాయి, జంగుబాయి పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలి
సిరికొండ: వేతనాలు పెంచాలని మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు చేస్తున్న సమ్మెకు భారత జాతీయ మహిళ సమాఖ్య జిల్లా సమితి కార్యదర్శి అమినాఖాన్ మద్దతు తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కనీస వేతనం రూ. 26 వేలు, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు.

నార్నూర్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు ఆదివారం రోడ్డుపై బతుకమ్మ ఆడుతూ నిరసన తెలిపారు. గాదిగూడలో రాస్తారోకో నిర్వహించారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించేతం వరకు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుభద్ర, పంచశీల, పంచపూల, కవిత పాల్గొన్నారు.

గణనాథుడికి ఘన వీడ్కోలు

ఇచ్చోడ: మండలంలోని అడేగామ(కె)లో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించారు. వినాయక మండపం వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. లడూ వేలం పాట నిర్వహించి, శోభాయాత్ర ప్రారంభించారు. యువకులు, మహిళలు చేసిన నృత్యం ఆకట్టుకుంది.

బోథ్: మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. డీజే పాటలకు యువకులు డ్యాన్స్ చేశారు. చైతన్య యూత్, విద్యార్థి యూత్, హనుమాన్, మైసమ్మ, భగత్ సింగ్, అంబేడ్కర్ యూత్‌ల ఆధ్వర్యంలో గణనాథుల శోభాయాత్ర నిర్వహించారు. శనివారం సాయంత్రం ప్రారంభమైన నిమజ్జన శోభాయాత్ర ఆదివారం సాయంత్రం వరకు కొనసాగింది.



నిమజ్జన శోభాయాత్రలో అనిల్ జాదవ్

నేరడిగొండ: మండల కేంద్రంలో వినాయక నిమజ్జన శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. బోథ్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ పాల్గొని యువతతో కలిసి నృత్యం చేశారు.

మహాసభ జయప్రదం చేయండి

నేరడిగొండ: గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను జయప్రదం చేయాలని జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ చైర్మన్ అమర వేణి నర్సాగౌడ్, జాతీయ జనరల్ సెక్రటరీ రాగుల సిద్ది రాములు గౌడ్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈనెల 3న నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఆర్‌కే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అతికం బాబగౌడ్, ఐల సత్యపాల్ గౌడ్, లింగాల సంతోష్ గౌడ్, కుంట రవి చందర్ గౌడ్, లింగాల శేఖర్ గౌడ్, కైరి నర్సాగౌడ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈనెల 3న నిర్వహించే మోకుదెబ్బ మహాసభ పోస్టర్‌ను ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం ఆవరణలో ఆవిష్కరించారు. గౌడ సంఘం నాయకుడు అమరవేణి నర్సాగౌడ్, రాగుల సిద్ది రాములు గౌడ్, బాలసాని నారాయణ, రంగు నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, కోడూరి భూపతి, పోతారం నర్సాగౌడ్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నేరడిగొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం కొనసాగింది. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికులు డిమాండ్ చేశారు. వేతనాలు పెంచాలని కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

తాంసి: సమస్యలు పరిష్కరించడంతో పాటు వేతనాలు పెంచాలని మండల కేంద్రంలో కార్మికులు సమ్మె చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు లక్ష్మి, ప్రేమల, నవీన, గౌరుబాయి, రాజమ్మ పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మిషన్ భగీరథ నీటి సరఫరాపై నిలదీత

తాంసి: మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిని ఆదివారం నిలదీశారు. భీంపూర్ మండలంలోని బెల సరీరాంపూర్ గ్రామానికి వారం రోజులుగా భగీరథ నీరు సరఫరా కావడం లేదు. దీంతో గ్రామస్తులు తాగునీటికి ఇబ్బంది పడ్డారు. ఈవిషయాన్ని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా.. పట్టించుకోవడం లేదన్నారు. సర్పంచ్ రూప, పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



సర్పంచ్, కార్యదర్శిని నిలదీస్తున్న మహిళలు